తెలుగు English


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ANDHRA PRADESH
సత్యమేవ జయతే
జనాభా
నిర్వహణ విధానం
ప్రతి కుటుంబం ముఖ్యం - మీ అభిప్రాయం మార్గదర్శనం
జనాభా నిర్వహణ విధానం
ప్రతి కుటుంబం ముఖ్యం - మీ అభిప్రాయం మార్గదర్శనం
పై మీ విలువైన అభిప్రాయాన్ని ఆహ్వానిస్తున్నాము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి కుటుంబ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు చేపట్టిన అనేక కార్యక్రమాల్లో ఒకటి — రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకమైన జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించాలనే ఆలోచన, సామాజిక నిర్మాణంలో చోటుచేసుకుంటున్న మార్పులు — తగ్గుతున్నా కుటుంబ పరిమాణం, వృద్ధుల సంఖ్య పెరుగుదల, పిల్లల జనాభా తగ్గుదల, మరియు పని వయస్సు గల ప్రజల జీవనశైలిలో మార్పులు వల్ల ప్రజల అవసరాలు, ఆశయాలు మారుతున్నాయని సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రజల అవసరాలకు ప్రతిస్పందించే విధంగా వ్యూహాలు మరియు విధానాలను అభివృద్ధి చేయడం అత్యంత అవసరం.

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర అభివృద్ధి నమూనాలో భాగంగా, ఈ సర్వే రాష్ట్ర జనాభా సమతుల్యతపై ప్రజల అభిరుచులు, అవసరాలు మరియు అభిప్రాయాలను తెలుసుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సర్వే ద్వారా మీరు మీ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఇవి ప్రభుత్వానికి కుటుంబాలకు అవసరమైన మద్దతు, ఆరోగ్య సేవల మెరుగుదల అవసరం, మరియు పిల్లలు, మహిళలు, వృద్ధులు వంటి వర్గాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు అవసరమైన సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి విషయంలో అవగాహన కలిగించడంలో సహాయపడతాయి. అదే విధంగా, ఈ సర్వే యువత తమ భవిష్యత్తును ప్రణాళికాబద్ధంగా నిర్మించుకునేందుకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, ఉద్యోగస్తులు తమ పని మరియు కుటుంబ జీవితం మధ్య సమతుల్యత సాధించేందుకు అవసరమైన మద్దతును అందించడంలో కూడా దోహదపడుతుంది.

ఈ సరళమైన ప్రశ్నావళిని (మొత్తం 9 ప్రశ్నలు) నింపేందుకు మీరు కొన్ని నిమిషాలు కేటాయించాలని మనవి. మీ అభిప్రాయం నేరుగా ప్రభుత్వ విధాన నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది, ఇవి మన గ్రామాలు, పట్టణాలు మరియు కుటుంబాల భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మనమందరం కలసి, ప్రజల అవసరాలను లక్ష్యంగా ఉంచుకున్న విధానాన్ని రూపొందిద్దాం — ఇది మరింత బలమైన, ఆరోగ్యవంతమైన, మరియు పరస్పర శ్రద్ధ కలిగిన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించేందుకు దోహదపడుతుంది.

ప్రాంతం *

ఎంచుకోండి...

జిల్లా *

ఎంచుకోండి...

మండలం *

ఎంచుకోండి...

గ్రామ పంచాయతీ *

ఎంచుకోండి...

పేరు *

వయస్సు *

ఎంచుకోండి...

లింగం *

ఎంచుకోండి...

వైవాహిక స్థితి *

ఎంచుకోండి...

పిల్లల సంఖ్య *

ఎంచుకోండి...

కుటుంబ శైలి *

ఎంచుకోండి...

వృత్తి *

ఎంచుకోండి...

మొబైల్ నంబర్ *

1. ఈ రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఒక కుటుంబానికి ఎంతమంది పిల్లలు ఉండటం అనుకూలమని మీరు భావిస్తున్నారు? (ఈ క్రింది ఎంపికలలో ఒక దానిని ఎంచుకోండి) *

2. ఆంధ్రప్రదేశ్‌లో యువ జనాభా తగ్గిపోతుంది మరియు పిల్లల సంఖ్య కూడా తగ్గుతోంది, మీకు ఈ విషయం తెలుసా ? (ఈ క్రింది ఎంపికలలో ఒక దానిని ఎంచుకోండి) *

3. యువ జనాభా తగ్గిపోతున్నదానికి మీరు ఏమి కారణంగా భావిస్తున్నారు? (ఈ క్రింది ఎంపికలలో ఒక దానికంటే ఎక్కువ ఎంచుకోండి) *

4. ఒకటి కంటే ఎక్కువ పిల్లలను కలిగి ఉండాలనుకునే దంపతులకు ఎదురయ్యే ప్రధాన సవాలు ఏమిటి? (ఈ క్రింది ఎంపికలలో ఒక దానిని ఎంచుకోండి) *

5. వృద్ధులకు అత్యవసరంగా అవసరమైన మద్దతు ఏమిటి? (ఈ క్రింది ఎంపికలలో ఒక దానిని ఎంచుకోండి) *

6. పిల్లలు ఉమ్మడి కుటుంబంలో (తాతలు, బంధువులతో కలిసి) పెరగడం మంచిదని మీరు భావిస్తున్నారా? (ఈ క్రింది ఎంపికలలో ఒక దానిని ఎంచుకోండి) *

7. యువత తమ జీవితం మరియు కుటుంబాన్ని ప్రణాలికాబద్ధంగా చేయడంలో ఏమి సహాయపడుతుంది? (ఈ క్రింది ఎంపికలలో ఒక దానిని ఎంచుకోండి) *

8. ఉద్యోగంలో ఉన్న మహిళలు పని మరియు కుటుంబ బాధ్యతలను సమతుల్యం చేసుకోవడంలో ప్రభుత్వ మద్దతు ఎలా ఉండాలి? (ఈ క్రింది ఎంపికలలో ఒక ఎంపికను ఎంచుకోండి) *

9. ప్రజలు ఎక్కువ మంది పిల్లలు కలిగి ఉండేందుకు ప్రభుత్వ మద్దతు ఎలా ఉండాలి? (ఈ క్రింది ఎంపికలలో ఒక ఎంపికను ఎంచుకోండి) *

## మీరు పంచుకోవాలనుకునే ఇతర సూచనలు లేదా ఆలోచనలు ఏవైనా ఉన్నాయా? (ఐచ్ఛికం)

## మీ అభిప్రాయానికి ధన్యవాదాలు!

మీ సూచనలు జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించడంలో నేరుగా ప్రభావితం చేస్తాయి మరియు ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించడంలో సహాయపడతాయి




Enter the text in the image

సబ్మిట్